# చరిత్ర పురుషుడు యేసు, ప్రజలు విశ్వసించే యేసు ఒక్కడేనా? కార్యక్రమం 4.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** చరిత్ర పురుషుడు యేసును గురించిన చర్చ నేడు ప్రజలలోను, విద్యాలయాలలోను ఒకే ముఖ్యాంశంగా మారి, Time, News Week, U. S. News & World Report వంటి అనేక మాగజైన్లలో ప్రముఖంగా ఈ చర్చలు ముద్రించబడుతున్నాయి. అంతేకాక, 'Media Jesus Seminar' అనబడే ఒక స్వేచ్ఛా వాదుల బృందం ప్రచురిస్తున్న అనవసరమైన సంగతులకు అధిక ప్రాధాన్యత నిస్తున్నది. క్రొత్త నిబంధన పండితులలో ఈ బృందానికి చెందిన స్వేచ్ఛా వాదులు చాలా తక్కువగా ఉన్నారు.

చరిత్ర పురుషుడైన యేసుకు సంబందించిన చిక్కు ప్రశ్నలను ఈ రోజు లోతుగా పరిశీలించి మాత పక్షపాతం లేని ఆధారాలలోను, క్రొత్త నిబంధనకు సంబంధించిన ఆధారాలలోను చరిత్ర పురుషుడు యేసు, క్రైస్తవులు విశ్వసిస్తున్న యేసు అని నిరూపించే అనేక చరిత్ర సత్యాలను ఈ కార్యక్రమంలో వివరించబోతున్నాము.

ఈనాటి మన అతిథి ప్రపంచ ప్రఖ్యాత వేదాంతి 'హిస్టోరికల్ జీసస్' పుస్తక రచయిత డా. గేరి హెబర్ మాస్. ఈయన మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ నుండి Ph.D అందుకున్నారు. ఆక్స్ఫర్డ్, ఇంగ్లాండు, ఇమ్మానుయేలు కళాశాల నుండి రెండవ డాక్టరేట్ అందుకున్నారు. డా. హెబర్ మాస్, లిబర్టీ విశ్వవిద్యాలయము లోని ఫిలాసఫీ మరియు థియోలాజీ శాఖకు ఛైర్మన్ గా ఉన్నారు. యేసు క్రీస్తు జీవితాన్ని గురించి ఈయన వ్రాసిన వందకు మించిన వ్యాసాలు ప్రముఖ పండిత జర్నళ్లలో ప్రచురితమైనాయి.

నేటి జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో ఏకీభవించండి. పురాతన చరిత్ర పురుషుడు యేసు జీవితాన్ని కూడా ఎందుకు అమితంగా పరిశీలించారో తెలుసుకోండి.

++++

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** స్వాగతం. ఈ రోజు మూడు సంగతులను పరిశీలించబోతున్నాము. మొదటిది; యేసు జీవితాన్ని పరిశీలించిన ఆధునిక పండితులు తమ అభిప్రాయాల నేందుకు మార్చుకున్నారు? యేసు తాను దేవుడనని చెప్పుకున్నాడని, మృతులలోంచి లేచాడని నిరూపించే చరిత్రాధారాలున్నాయా? రెండవదిగా, యేసును గురించిన చరిత్ర అధ్యయనాలన్నిటి వెనుక నున్న ముఖ్యమైన ప్రశ్నను గురించి చర్చించబోతున్నాము. అనగా క్రొత్త నిబంధన గ్రంధములో ఉన్న అద్భుతాల సంగతేమిటి? ఇవన్నీ, నిజంగా

జరిగాయని ఇరవైయ్యవ శతాబ్దపు చరిత్ర కారుడు చెప్పగలడా? ఇక మూడవది, యేసు ఈ లోకంలో జీవించి, తాను దేవుడనని ప్రకటించుకుని సిలువపై మరణించి, తిరిగి లేచాడని సహాయపడిన పన్నెండు బలమైన చరిత్ర ఆధారాలను నేడు పరిశీలించబోతున్నాము. ఐతే మొదట, యేసు జీవితాన్ని పరిశీలించిన ఆధునిక పండితులు తమ అభిప్రాయాలను ఎందుకు మార్చుకున్నారు? డా. గేరి హెబెర్ మాస్ వివరిస్తున్నాడు.

**డా. గేరి హెబెర్మాస్:** చరిత్ర పురుషుడు యేసును గురించిన పరిశోధన విస్తరించిన, మూడు కాలాలను గురించి క్రొత్త నిబంధన పండితులు ఈనాడు ముఖ్యముగా చెబుతున్నారు. ప్రామాణికమైన కాలం వీటిల్లో కొన్ని నకళ్లు ఉన్నవి. దేవుడున్నాడని ఇంగ్లీషు వారి నమ్మకం ఉదాహరణగా జర్మను వివేకపు వాదమున్నది. ఐతే ప్రామాణికంగా, యేసు జీవితాన్ని గురించిన పరిశోధన లిబరలు కాలంలో సంస్కారాభి వృద్ధిని కోరిన కాలంలో ఎక్కువగా విస్తృతమయ్యింది. నిజానికి తరచుగా జర్మనీ దేశపు అద్భుత ఆధారాలు, క్రైస్తవ మాత వేదాంతంలోకి చేరిపోతుంటాయి. ఐతే, వందేళ్ల తరువాత ఏమవుతుందంటే ప్రతి ఒక్కరు తమకు యేసు జీవితం తెలుసంటారు. నిజానికి వీటిల్లో చాలా పుస్తకాల పేరు 'యేసు జీవితం'.

ఉదార బుద్ధితో ఆలోచించే బైబిలు పండితులందరి అభిప్రాయం ప్రకారం, రెండు పెద్ద అభ్యంతరాలను మినహాయిస్తే, సువార్తల్ని చారిత్రాత్మకంగా తీసుకోగలం. మొదటిది - మూర్ఖమైన సిద్ధాంతం - యేసు క్రీస్తు మృతులలోంచి లేచాడని చెప్పకండి మాకు అద్భుతాలంటే నచ్చవు. ఈ మూర్ఖపు సిద్ధాంతాలను, వాదాల్ని ధ్రువీకరించడాన్ని మేము అంగీకరించము. అద్భుతాలను గురించి మాట్లాడటం వారికి నచ్చదు. ఐతే సువార్తలు కావాలి. దీనిలోని చరిత్ర అంశాలను మాత్రం వివరించండి. మూర్ఖత్వపు సిద్ధాంతాలను తొలగించండి. అద్భుతాల్ని తీసివేయండి. ఏమి మిగిలింది? చరిత్ర పురుషుడు యేసు.
దీనిని, దాదాపు వందేళ్లకు మించి, యేసు క్రీస్తును గూర్చిన అన్వేషణ అని చెబుతున్నారు. ఆరంభ స్వేచ్ఛా వాదులు డేవిడ్ స్ట్రాస్ వంటివారి అభిప్రాయాలను తెలుపుతూ ఆల్బర్ట్ స్విట్చర్ వ్రాసిన పుస్తకం ప్రజాధారణ పొందింది, డేవిడ్ స్ట్రాస్, రుడాల్ఫ్ బుల్ట్ మేన్ కంటే ముందు వచ్చిన రచయిత.

మొదటి అన్వేషణ తరువాత అన్వేషణ అనేది లేనటువంటి కాలం వచ్చింది. రుడాల్ఫ్ బుల్ట్ మేన్ కార్ల్ బార్త్. విశ్వాసమే చాలును గనుక మనం యేసు చరిత్ర పురుషుడే కదా అని చూడాల్సిన పనిలేదని వీరన్నారు. విశ్వాసం చరిత్రపై ఆధారపడదు క్రైస్తవ సమర్ధన వాదం అరిష్టం. కనుక, మనకు ప్రామాణిక లిబరలు కాలమున్నది. జర్మను ఉదారత్వం, "యేసు జీవితం", తర్వాత అన్వేషణ లేని కాలం. బార్త్ బుల్ట్ మేన్ లు పాలించిన కాలమిది. 1916, 1918 లలో మొదటి ప్రపంచ యుద్ధము ముగుస్తున్న కాలములో, బార్త్ రోమీయులకు పత్రికలను వ్రాసాడు. 1940 ప్రాంతములలో 'New Testament and Mythology' అనే

వ్యాసాన్ని వ్రాసిన తరువాత బుల్ట్ మేన్ పేరు పండితుల ప్రపంచములో గొప్ప ప్రసిద్ధిని పొందింది. తర్వాత 1960 దశకం వరకు, యేసు చరిత్రను అధ్యయనం చేసేందుకు ఎక్కువమంది ఇష్టపడలేదు.

ఐతే 1950 దశకంలో బుల్ట్ మేన్ యొక్క విద్యార్థులు ఎర్నెస్ట్ కసెమన్, గంతెర్ బోర్న్ కామ్, జేమ్స్ రాబిన్సన్ లు "ఒక్క నిమిషం ఆగండి మనం మరీదూరంగా వెళుతున్నాము" అన్నారు. 1950 దశకంలో వచ్చిన రెండు ముఖ్యమైన వ్యాసాలు గంతెర్ బోర్న్ కామ్ యొక్క "నజరేయుడైన యేసు" వంటి వ్యాసాలలో "మా సలహాదారుడు రుడోల్ఫ్ దారి తప్పి దూరంగా పోతున్నాడు". విశ్వాసం చరిత్రపై ఆధారపడదని అతడు వాదించాడు. అది నిజమే. ఐతే మనకు కొంతవరకైనా చరిత్ర పురుషుడు యేసు అవసరం లేకపోతే ఆయన్ను మనం అభూత కల్పనగా వదలివేస్తాం. కనుక మనం యేసు చరిత్ర పురుషుడని నిరూపించాలి. ఐతే, వారి సలహాదారుడు బుల్ట్ మేన్ వలే, వారూ విశ్వాసం చరిత్రపై ఆధారపడిందనలేదు. చరిత్ర పురుషుడు యేసు విషయంలో అది రెండవ అన్వేషణ, లేదా, దాన్ని ఆకాలంలో నూతన అన్వేషణ అనేవారు. ఆ ఉద్యమం కొద్ది కాలమే నిలిచింది.

చరిత్ర పురుషుడు యేసుకు మూడవ అన్వేషణకు ముందు 1970 దశకంలో, కొందరు దీన్ని గురించి పరిశీలించారు. ఐతే 80 లలో, 90 లలో అన్ని శాఖలకు చెందిన వేదాంత పండితులు విపరీత సంఖ్యలో అధ్యయన వ్యాసాల్ని రాశారు - వామపక్షం పరిమితం, మధ్యస్థం, కుడిపక్షం - ఈ పుస్తకాలు యేసును గురించి అనేక సంగతులను చెబుతున్నాయి. ఐతే ఈ మూడు కాలాలలో ఎక్కువగా ముక్కలైనది ఈ కాలమే. ఇది ప్రస్తుతం వరకు మనల్ని తీసుకులుతుంది. ఐతే, మూడవ అన్వేషణకు చెందిన పుస్తకాలన్నిటిలో ఉన్న సంగతి ఇదే. యేసు యూదా కుటుంబానికి చెందిన వాడని అందరు అంగీకరిస్తున్నారు. కనుక మనం యూదా నేపధ్యంలో నుండి యేసును పరిశీలించాలి. యూదుల స్వభావ శాస్త్రం చాలా ముఖ్యమైనది. యూదా సామాజిక శాస్త్రం చాలా ముఖ్యమైనది. చూపించినట్లు యేసును, మర్మమైన వ్యక్తిలా కాక యూదుల దృష్టిలోని చరిత్ర పురుషునిలా చూపించాలని వారు తలంచారు.

ఐతే ముఖ్యంగా మూడు అన్వేషణలు అవే. 'తొమ్మిదవ శతాబ్దపు వంద సంవత్సరాలలో యేసు జీవితం' 'నూతన అన్వేషణ', కేవలం రెండు దశాబ్దాలు; ఇప్పుడు మూడవ అన్వేషణలో రెండు దశాబ్దాలు నిండి బలంగా ముందుకు సాగుతున్నది చరిత్ర పురుషుడు యేసును గురించిన ఈ చర్చ, నేడు బైబిలు పండితుల మధ్య వేగం పుంజుకుంటున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇప్పుడు నేపథ్యంలో నుండి కొన్ని ప్రశ్నలు క్రొత్త నిబంధనలో ఉన్న అద్భుత కార్యాల సంగతేమిటి? యేసు నిజంగానే అద్భుత క్రియలను చేసి, నిజంగానే మృతులలో నుంచి లేచాడని ఈ యిరవైయ్యవ శతాబ్దపు చరిత్ర కారులు నమ్మడం సాధ్యమయ్యే పనేనంటారా? ఈ అంశంలో డా. హెబెర్ మాస్

ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన నిపుణుడు. ఈయన సుప్రసిద్ధ ఫిలాసఫర్ ఆంటోని ఫ్లూ తో ఈ అంశంపై చర్చలు జరిపి, అనేక పండిత వ్యాసాలను ప్రచురించారు. ఈయన జవాబు వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** ఇది మనల్ని అద్భుతాల వద్దకు తీసుకు వస్తున్నది మొదటి అన్వేషణ, అలమరలో పెట్టండి, రెండవ అన్వేషణ, నాకు దానిపై ఆసక్తి లేదు. మూడవ అన్వేషణ, యేసు క్రీస్తు చేసిన అద్భుతాల సంగతి నేడు చాలా ముఖ్యమైన అంశంగా మారింది.

అద్భుతాలను మూడు వర్గాలుగా విభజించారు. దయ్యాలను వెళ్లగొట్టడం, అద్భుత స్వస్థతలు, ఇతర అద్భుతాలు. ఇక్కడ ఏదో అసాధారణ క్రియలు జరుగుతున్నాయని విమర్శకులు ఒప్పుకున్నారు అనగా, తాను ప్రజల్ని బాగుచేస్తానని యేసు తలంచాడు, యేసు ప్రజల్ని స్వస్థపరుస్తున్నాడని ప్రజలు తలంచారు. తాను దెయ్యాల్ని వెళ్ల గొట్టానని ఆయన తలిస్తే తమకు దయ్యం పట్టిందనుకుంటున్న వారు స్వస్థ పడిపోయామని తలచారు. చరిత్రలో జరిగిన దాన్ని తమకిష్టమొచ్చినట్లు మార్చి చెప్పుకున్నారు.

ఐతే, అద్భుతంలో ఉన్న అసాధారణత సంగతేమిటి? పండితులు దీన్నింకా పరిశీలిస్తూనే ఉన్నారు. దేవుడు చరిత్రలో చేసిన పనుల్ని గురించి మనం మాట్లాడే సమయం ఇది కాదన్నారు. ఐతే ఇలాంటి సంగతులను వినిన తరువాత పలువురు. ఇదిగో చూడు మనమందరం ఆధునికులం. అద్భుతాల్ని నమ్మకూడదు, అని గట్టిగా వాదిస్తున్నారు. ఈ విధంగా అంశాల్ని పరిశీలించకూడదు. ఇది క్రొత్త ఆలోచనల్ని తీసుకువచ్చే లోకం. ఇది సంటిఫిక్ ప్రపంచం. వాస్తవాల సంఖ్యను బట్టి దాని ప్రామాణికతను బేరీజు వేసిచూస్తుంటాం. సమాచారాన్ని చూస్తే ఇక్కడ ఏదో అద్భుత కార్యం జరిగిందని మనకు అనిపిస్తే, అద్భుతాలకు సంబంధించిన ప్రశ్నను కొంచం ప్రక్కకు జరిపి, మొదట చరిత్రకు సంబంధించిన ప్రశ్న అడగాలి. అద్భుత క్రియల విషయంలో ఏమయ్యింది? పునరుత్థానం విషయంలో ఏమయ్యింది? దేవుడు, యేసును లేపాడా, లేదా అనివెంటనే చెప్పాల్సిన పనిలేదు. ఐతే, ఆకాలంలో నిజంగా ఏమిజరిగింది? నిజంగా యేసు అనేవ్యక్తి ఉన్నాడా? సిలువపై మరణించాడా? అనే ప్రశ్నలతో దీన్ని ప్రారంభించాలి.

"ఈ సంఘటన దేవుడే కలిగించాడా? చరిత్రకారులు ఏమంటున్నారు?" అని అడక్కండి. అద్భుతాల్ని గురించి మాట్లాడేందుకు తమ వద్దకు సాక్ష్యాలు లేవని వారంటారు. ఐతే మొదటి శతాబ్దపు పాలస్తీనాలో యేసు బోధించాడనేందుకు వీరికి ఆధారాలున్నాయి. రెండవదిగా , రోమనుల క్రూరత్వం వలన యేసు సిలువపై మరణించాడనేందుకు వీరివద్ద ఆధారాలున్నాయి. సమాధి గెలిచిన యేసును ప్రజలు చూశారనేందుకు వీరి వద్ద ఆధారాలున్నాయి.

మొదటగా, అద్భుతాల్ని అభూతకల్పనలుగా తోసివేయకూడదు, రెండవదిగా, నిజమైన చరిత్ర ఏదనే అంశాన్ని మొదట మాట్లాడుకుందాం, తర్వాత ఏదైనా నిజంగా అద్భుత కార్యమేనా? అని ప్రశ్నించాలి. చరిత్ర

సమాచారంలో తెలుస్తున్న సత్యాలను అంగీకరించడం కాక, చరిత్ర కారులకు మరొక ప్రత్యామ్నాయం లేదని నేనిక్కడ చెప్పదలచాను. యేసు ఇలా చేశాడని చరిత్ర చెబితే, మనం దాన్నంగీకరించేందుకు సిద్ధపడాలి.

సరే, గతంలో నేను యేసు పునరుతానాన్ని గురించి చెప్పిన దానిలోని అంశం ఇది:యేసు అనే వ్యక్తి క్రీ. శ. 25,27,28 ప్రాంతాల్లో ఈ లోకంలో జీవించి, బోధించాడా అనే సంగతి నాకు తెలియాలి. సరే. చరిత్ర కారులు, "ఆయన జీవించాడు, జీవించలేదని ఎవ్వరూ చెప్ప లేదు అంటున్నారు". రుడాల్ఫ్ బుల్ట్ మేన్, "యేసును అనుమానిస్తూ, ఆయన ఈ లోకంలో జీవించి బోధించలేదనే వారి దయపై మనం ఆధారపడి యున్నామని అన్నాడు".

ఇక్కడ చరిత్ర కారులు "మా వద్ద సాక్ష్యాధారాలు ఉన్నాయి ఆయన చనిపోయాడు" అన్నారు. అది సమస్యే కాదు. అందరు చనిపోతారు. చరిత్ర కారులు "ఆ మార్గంలోనే వెళదాం. అలా వెళితే సిలువకు చేరుతాం. రోమనులు సిలువపైన యేసును వేలాడ దీశారు. ఆయన మరణించాడు. ఇది చరిత్ర సత్యమన్నారు".

ఐతే పునరుత్తానం సంగతి మాట్లాడితే, ప్రజలకు కొంచం ఆందోళన కలుగుతుంటుంది. నేను చెప్పదలచిన అంశం ఇది. దేవుడాయన్ను సమాధిలోంచి పైకి లేపాడా అని అడక్కండి. మరింత సులభమైన ప్రశ్న అడుగుదాం. "పాలస్తీనాలో నడిచి, బోధించిన నజరేయుడైన యేసు సిలువపై మరణించాడని ప్రజలనుకునే యేసును మరణం తరువాత ఆయన్నెవరైనా సజీవునిగా చూశారా? ప్రజలయనతో నడిచి, తాకి చూశారా?"

చూడండి, సి. ఎస్. లెవీస్, "ఒక సంఘటనలోని అధ్బుతమేమనగా మొదట అది చరిత్రలోకి చేర్చబడుతుందన్నాడు. ఐతే, ఆ తర్వాత, సమస్తం మామూలుగానే ఉంటుంది. ఉదాహరణకు, రొట్టెల్ని చేపల్ని యేసు ఐదువేలమందికి పంచినప్పుడు గొప్ప అద్భుతాన్ని చేశాడు, వాటి సంఖ్యా పెరిగింది అందరు తిని, సంతృప్తి చెందారు. అందరికి అలసట. తిన్న తరువాత ఇదే జరుగుతుంది. తిన్న తర్వాత, మానవ శరీరంలో శరీర ప్రకారం కొన్ని మార్పులు జరుగుతాయి. ఇది సర్వ సాధారణం. ఆహారం ఆలా చేస్తుంది. రొట్టెల సంఖ్య పెరగటం అద్భుతం - శరీరంలో మార్పులు కాదు".

యేసు పునరుత్తనపు కథలతో ఒక తెలివైన ప్రశ్నను అడుగుతున్నాం. యేసు క్రీస్తు అనే వ్యక్తి పుట్టి, సిలువపై మరణించగా, ఆయన్ను తరువాత చూశామని ప్రజలన్నారా? అని ఉంటే, ఎందుకు? ఇలాంటి సంగతుల్ని పరిశీలించాలని చరిత్రకారులు ఆశపడతారు. వివరాల్ని చెబుతున్నాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఇక్కడ మేము చేస్తున్న కార్యక్రమాల్లో, విమర్శక పండితులందరూ అంగీకరించిన యేసును గురించిన సత్యాలను డా. హెబెర్ మాస్ పలుమార్లు వివరించడం మీరు వినే ఉంటారు. అది ఏమిటి? ఈ పన్నెండు సత్యాలను వివరించి, వీటిని పండితులందరూ ఎందుకు అంగీకరించారో

చెప్పమన్నాను. వినండి:

**డా. గేరి హెబెర్మాస్:** ఇక్కడ మనం, మనవద్ద ఎలాంటి సమాచారం ఉన్నదంటున్నాము. నేను పలుమార్లు చెబుతున్న ఈ సత్యాల సంగతేమిటి? ఎందుకంటే, కొందరు ప్రజలిప్పుడు దీనిలో ఎలాంటి సత్యం లేదని కేకలు వేస్తారు. సరే, ప్రేక్షకులేమని అంటున్నారు? క్రొత్త నిబంధన పుస్తకాల్ని పరిశీలించిన సువార్తికులు "చరిత్ర సాక్ష్యాధారాలు ఈ పుస్తకం నిండా ఉన్నాయి. దీన్లో నేను చదివిన ప్రతి సంగతి సత్యమైనదే, లేఖనం దైవావేశం వలన కలిగినదే" అంటున్నారు. ఇతరులు, "లేదు, ఇది మామూలు పురాతన గ్రంధమే" అంటున్నారు.

మీరిప్పుడోక ప్రశ్న అడగాలి. వీటిల్లో నమ్మదగిన సత్యా లేమితో చెప్పండి. క్రైస్తవులు సువార్తలని చెబుతున్న సంఘటనల చుట్టూ ఉన్న సత్యాలను పలువురు పండితులు చెబుతుంటారు. న్యాయ తీర్పు, మరణం, సమాధి, యేసు క్రీస్తు పునరుత్తానం. వీటిలో కనీసం పన్నెండు కంటే ఎక్కువ సత్యాలను చూపిస్తున్నారు. ఐతే కనీసం 12 సత్యాలున్నాయని విమర్శక పండితులంగీకరించారు. అందరు పండితులు, ఈ పన్నెండు సత్యాలన్నిటిని అంగీకరిస్తున్నారు.

1. యేసు సిలువపై మరణించాడు.

2. ఆయన సమాధి చేయబడ్డాడు.

ఈ సంగతులతో ఆశ్చర్యమైనదేదీ లేదు. అందరూ చనిపోతారు. పలువురు సమాధి చేయబడతారు.

3. యేసు మరణంతో ఆయన జీవితం ముగిసిపోయిందని నమ్మిన శిష్యులు ఎంతో నిరాశలో పడిపోయారు. మీ ప్రియ మిత్రుడు అకస్మాత్తుగా చనిపోతే మీకేలాగుంటుంది?

4. దీన్ని, అందరూ అంగీకరించారని నాకు తెలుసు. ఐతే, యేసును ఉంచిన సమాధిలో కొద్ది దినాల తర్వాత ఎవ్వరూ లేరని తెలిసిందని పలువురు పండితులు నమ్ముతున్నారు.

5. శిష్యులకు అనేక అనుభవాలు కలిగాయి. ఈ సంగతిని విమర్శకులు కూడా అంగీకరించే విధంగా చెబుతున్నాను. తాము సమాధిలో నుండి లేచిన యేసు క్రీస్తును నిజంగానే తమ కనులతో చూశామని శిష్యులు నమ్ముతున్నారు. యేసు తమకు ప్రత్యక్షమయ్యాడని వారనుకున్నారు.

6. ఈ అనుభవాల వలన, ఈ శిష్యుల మనసుల్లోని అవిశ్వాసం పూర్తిగా తొలగిపోయింది. మొదట్లో తమ సొంత నీడను చూసి కూడా భయపడేవారు, యేసు శిష్యులమని చెప్పుకోడానికి భయపడేవారు. ఇప్పుడు ఆయన, మరణం పునరుత్తానాల్ని ప్రకటిస్తున్నారు.

7. ఆది సంఘంలో ఇది అతిముఖ్యమైన బోధగా రూపొందింది.

యేసు మరణం, సమాధి, పునరుత్తనాలకు ప్రధమ ప్రాధాన్యత అని పౌలు చెప్పాడు కదా!

8. కొద్దీ కాలానికి ముందు, యేసు క్రీస్తు మరణించి పాతిపెట్టబడిన, యెరూషలేము పట్టణపు పరిసర ప్రాంతాల్లోనే ముఖ్యముగా ఈ సందేశం ప్రకటించబడింది.

9. ఈ బోధకు ఫలితంగా సంఘం ప్రారంభించ బడి అభివృద్ధి చెందింది.

10. ముఖ్యంగా, ఆదివారము ఆరాధన జరిగేది. యూదా విశ్వాసులకు ఇది ముఖ్యమైన రోజు.

11. సమాధి నుంచి లేచిన యేసును చూశానని అవిశ్వాసియైన యాకోబు కూడా నమ్మినప్పుడు అతడు యేసును విశ్వసించాడు.

12. కొన్ని సంవత్సరాల తర్వాత, అదే విధంగా పునరుతానుడైన యేసును చూసిన అనుభవం తనకు కలిగిందని నమ్మిన పౌలు యేసును విశ్వసించాడు.

నేనేం చెబుతున్నానంటే. శూన్య సమాధిని మినహాయించి చూస్తే, దాదాపు అందరు విమర్శక పండితులు ఇది సత్యమేనంటున్నారు. వీరిలో పలువురు శూన్య సమాధిని కూడా అంగీకరించారు. నేను, ఈ అంశాల్ని గురించి వ్రాసిన పుస్తకాల్ని మీరు చదివితే, 'హిస్టారికల్ జీసస్' పుస్తకాన్ని ఇతరుల పుస్తకాలను చదివితే, ఈ సంగతులన్నిటిని అంగీకరిస్తున్న విమర్శక పండితులను కనుగొన గలరు.

ఇప్పుడు మీరు పన్నెండు అంశాల అని అడగవచ్చు. పర్వాలేదు గాని, సంఖ్యను కొంచం తగ్గించగలరా? మరికొందరు వాస్తికులను దీనిలో చేర్చి ఈ సంఖ్యను మరికొంచం తగ్గించగలరా?

సరే. ఈ పట్టికలో కొంచం మార్పులు చేసి దీన్ని నాలుగు, ఐదు, ఆరు వరకు తగ్గించగలననుకుంటాను. తప్పక సంఖ్యను తగ్గించాల్సి వస్తే, యేసు క్రీస్తును సిలువపై వేలాడదీయడం వలన మరణించాడంటాను. తమకు కలిగిన అనుభవంలో పునరుత్తానుడైన యేసును చూశామని శిష్యులు నమ్మారు. ఆ అనుభవం వలన వారి జీవితాలు మారిపోయాయి. ఆ తరువాత తార్సువాడైన సౌలు అనే వ్యక్తి సమాధిలోంచి లేచిన యేసు క్రీస్తును తాను ప్రత్యక్షంగా చూశానని విశ్వసించి, యేసు క్రీస్తును అంగీకరించాడు.

ఈ నాలుగు కఠినమైన అంశాలను అందరు మీ ముందుంచుతున్నారు. కేవలం ఈ నాలుగు సత్యాలను ఆధారం చేసుకుని, యేసు క్రీస్తు మరణం, పునరుత్తనాలను గురించిన బలమైన వాదాన్ని మనము సమర్పించగలము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** కేవలం ఈ పన్నెండు సత్యాలను మాత్రం విమర్శక పండితులు అంగీకరిస్తున్నారు. కొందరు నాస్తికులు, ఇరవై సత్యాలను అంగీకరిస్తున్నారు. ఐతే యేసు క్రీస్తు లోకంలో జీవించి, సిలువపై మరణించి తిరిగి మృతులలోంచి లేచాడని చరిత్రాంశాలతో నిరూపించడానికి, కేవలం నాలుగైదు సత్యాలు చాలునని హెబెర్ మాస్ చెబుతున్నాడు. ఆయన వివరణను వినండి:

**డా. గేరి హెబెర్మాస్:** సరే, మనం నాలుగు సత్యాలను విన్నాము, ఈ సత్యాలను మధ్యస్థంగాను, లేక వామపక్షంలోను ఉన్న విమర్శక పండితులలో పలువురు తప్పకుండా నమ్ముతారని నేను బలంగా విశ్వసిస్తున్నాను. మనం ఈ సత్యాలకు, మరో రెండిటిని కూడా కలుపవచ్చును. ఆది క్రైస్తవ సంఘపు బోధలో పునరుత్థానం ప్రధాన బోధగా ఉండేది. యేసు సోదరుడు, నాస్తికుడు ఐన యాకోబు యేసును అంగీకరించడం గురించి మీరేమంటారు? అనగా యేసు క్రీస్తు పునరుత్థానం గురించి చాలా కాలం ముందే ప్రకటించారు. గతంలో వచ్చిన కార్యక్రమంలో మీమీ సంగతిని వివరించాము. ఈ నాలుగు సత్యాలతో మేనమేం చెయ్యాలి?

నా అంశం చెబుతున్నాను. కొందరు విమర్శకులు మరిన్ని సత్యాలను చెప్పవచ్చు. వారిలో కొందరు నాస్తికులు 20 అంశాలను కూడా చెప్పవచ్చు. నాకు ఇరవై అనవసరము. పన్నెండు చాలు అన్నాను. పన్నెండు కంటే తక్కువతో సర్దుకోగలరా? అనే వారికి, "నాలుగు, ఐదు, ఆరు, ఏడు సత్యాలున్నాయని చెబుతున్నాను". ఇష్టమొచ్చిన సంఖ్యను చెప్పాను ఎందుకు? ఎందుకంటే ఎవ్వరు కూడా దీనిలో కచ్చితమైన సంఖ్యను చెప్పలేరు. కనుక నేను దీన్ని పన్నెండుకు తగ్గించగలనని అన్నాను. తరువాత నాలుగైదు, ఆరుకు కుదించాను. నావాదం ఇది. ఈ సమాచారంతోను, అందరు అంగీకరించిన సత్యాలను మార్చివేసే సిద్ధాంతాలతోను యేసు క్రీస్తు మరణించి తిరిగి మృతులలోంచి లేచాడనడానికి చాలినన్ని ఆధారాలు లభించాయి. కేవలం ఈ సత్యాలతోను మీరు వాదంలో గెలవ గలరు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఈ రోజు తెలిపిన సమాచారంలోని ముఖ్యమైన అంశాన్ని చెబుతున్నాను. యేసును గురించి ప్రజలంగీకరించిన నాలుగు నుండి ఆరు చరిత్ర సత్యాలను మాత్రం తీసుకోండి. అవి, యేసు క్రీస్తు మృతులలో నుండి లేచాడనే సత్యాన్ని వ్యతిరేకిస్తున్న సిద్ధాంతాలనన్నిటినీ క్రిందకు త్రోసివేసి, అవి చెబుతున్న దంతా తప్పు అని నిరూపించగలవు. యేసు దేవుడని సాక్ష్యం నిరూపిస్తున్నది. యేసుకు దూరంగా పరుగెత్తకుండా, క్షమాపణ నిత్య జీవం కోసం ఆయన వద్దకు పరుగెత్తాలి. డా. హెబెర్ మాస్ వివరిస్తారు.

**డా. గేరి హెబెర్మాస్:** పలువురు విమర్శకులు అంగీకరించే ఈ నాలుగు, ఐదు, ఆరు, ఏడు సత్యాలను బట్టి నేను వివరిస్తున్న విధంగా జరిగిందని గట్టిగా నమ్ముతున్నాను, కేవలం ఈ సత్యాలను బట్టి పండితులు చెప్పిన సహజ సిద్ధాంతాలు తప్పు అని నేను నిరూపించగలను. యేసు క్రీస్తు సమాధిలోంచి లేచి

ఉండకపోయినట్లైతే, - ? ఈ విధంగా జరిగి ఉంటే - అనే రకరకాల సిద్ధాంతాలు, కేవలం మనవద్దనున్న ఈ దాదాపు అరడజను సత్యాలను ఉపయోగించుకుని. ఈ ఊహలపై ఆధారపడిన వివరణలు తప్పు అని చెబితూ ఈ పట్టికలో ఉన్న పునరుత్థానాన్ని గురించిన ఆధారాలు నిజమైనవని నిరూపించగలము.

నిజానికి, విమర్శకులు మనకు ఇస్తున్న అన్ని లిస్టులకంటే, ఈ లిస్టు చిన్నదని చెప్పగలము. అనగా, ఇతరులు ఇవ్వగలిగిన దానికంటే తక్కువ సత్యాలనే నేను అడుగుతున్నాను. అంతేకాక ఈ సత్యాలకు రెండు పూర్వ నిబంధనలున్నాయి. ఇవి విమర్శక పండితులందరి అంగీకారం పొందినవి మాత్రమే కాదు - రెండవదిగా వీటిల్లో ఒక్కొక్కటి, ఇతర సమాచారంతో ధృవీకరించబడింది. కనుక మీరు చెప్పిన నాలుగు సత్యాల్ని నేను అంగీకరించనని ఎవరైనా అంటే, నేను మీపైన కోపగించుకోబోతున్నాను. ఒక్క సత్యాన్ని కూడా ఒప్పుకోనన్న వ్యక్తి మొదటినుంచి పరిశోధన ప్రారంభించాలి. జీరోతో ప్రారంభించి ఆరు అంశాల కొరకైనా సాక్ష్యాలను నిరూపించాలి. ఐతే నిజానికి, విమర్శక పండితులు సహజ సిద్ధాంతాలు తప్పు అని ఈ సత్యాలే నిరూపిస్తున్నాయి. రెండవదిగా, యేసు పునరుత్థానుడయ్యాడనే అంశాన్ని బలమైన సాక్ష్యాలనిస్తున్నాయి.

ఇక్కడ ఒక సంగతి చెబుతున్నాను. ఎవరో చెప్పిన బలహీనమైన సిద్ధాంతాన్ని మనం తీసుకోకూడదు. పంతొమ్మిదవ శతాబ్దంలో వచ్చిన ప్రఖ్యాత సహజ సిద్ధాంతాన్ని పరిశీలిద్దాము. యేసు మరణించాడు గాని మృతులలోనుంచి లేవలేదని కొందరు చెబుతున్నారు. శిష్యులు దీన్ని ఊహించుకున్నారు. ఇలాంటిది జరగలేదని మనకు తెలుసు. దీన్ని ఊహించారు వారు భ్రమపడ్డారు.

ఈ లిస్టును పరిశీలిస్తే, గమనించండి. మొదటిది, సమాధిలో నుంచి లేచిన అనుభవం తమకు కలిగినదని శిష్యులు విశ్వసించారు. పలువురు ఒకేసారి యేసును చూశారని అపోస్తలుడు పౌలు రాశాడు. ఇలాంటి భ్రమలు అంటు వ్యాధులు కావు. ఒకేసారి పలువురికి కలగవు

రెండవది. భ్రమలు కలగడం చాలా అరుదు. అనేకమంది ప్రజల్ని గురించి మాట్లాడుతున్నప్పుడు, ఆ గుంపులో మొదట పేతురు ఉన్నాడు. ప్రేమగల మరియ ఉన్నది. మృదు హృదయుడు యోహాను ఉన్నాడు. అంశమేమనగా, ఇక్కడ వేర్వేరు మనుష్యులున్నారు. వేర్వేరు కాలాలు, వేర్వేరు స్థలాలు. ఇక్కడ ఒకరు ఆయన్ను చూసారు అక్కడ మరొకరు. మరో ఐదొందలమంది. యేసు వివిధ స్థలాలలో కనిపించాడు. ఇంతమంది ప్రజలు యేసు మరలా కనిపించాడనే ఒకేరకమైన భ్రమలో పడడం జరిగే పనికాదని నేను తలుస్తున్నాను.

అంతేకాక. వారు పూర్తిగా మారిపోయారు. భ్రమలు మనుష్యులను మార్చవు నిజానికి, వ్యక్తిగతంగా ఇలాంటి భ్రమల్ని గురించి పరిశీలించిన ఒక వ్యక్తి నాకు తెలుసు. a) ఇలాంటి సంగతులు జరగవు. b) మనం వాటిని చూడము. అని నా స్నేహితుడన్నప్పుడు, నేను నా అభిప్రాయాన్ని మార్చుకున్నాడని చెప్పాడు.

గమనించండి. ఇది అన్నిటికంటే ముఖ్యంగా పునరుత్తనానికి పనికి వస్తుంది. మృతులు పైకిలేవరు. వారు చూస్తేనే గాని మనం ఆయన్ను చూడము. వారు నమ్మిన దాన్నే బోధిస్తున్నారని వారిలోని ఈ మార్పు తెలుపుతున్నది.

అపోస్తలుడు పౌలు సంగతేమిటి? పోరాడేందుకు వెళ్లెటప్పుడు ఇలాంటి భ్రమలు కలుగవు. విశ్వాసులను హింసించేందుకు దమస్కు పట్టణానికి వెళ్తున్నానని ఇతడన్నాడు ఇలాంటి వ్యక్తి పునరుత్థానుడైన యేసును చూడాలని అనుకుంటాడా?

తర్వాత, యేసు సోదరుడు, ఆయనతో నడిచిన వ్యక్తి యాకోబు. మీ కుమారుడు లేక మీ సహోదరుని బోధలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరు వింటున్నట్లైతే మీరు ఎలా స్పందిస్తారు? యాకోబు నేను నమ్మనని చెప్పాడు. అతడు నాస్తికుడు. విమర్శకులు దీనిని అంగీకరించారు. ఐతే లేనిదాన్ని చూసి భ్రమపడే స్థితిలో అతడున్నాడా? నాకు నమ్మకం లేదు.

ఈ అంశంలో ఉన్న కొన్ని సత్యాలివి. ఔనా? దాదాపు అరడజను సమస్యలు, మేము మీకు ముందే తెలియజేసిన ఈ చిన్న పట్టికలో కనబడుతున్నాయి.

ఈ అంశాన్ని గురించిన ఒక ఉదాహరణను గమనిద్దాం. మిత వాదానికి చెందిన పండితులు మనకు ఈపైపున గుంపుగా చేరియున్నారని అనుకోండి క్రొత్త నిబంధన సత్యాలను వారు వివరిస్తారు. యేసు పునరుత్థానం వాస్తవం.

మరో బృందాన్ని గమనిద్దాం. పట్టికలో అంశాలన్నీ సత్యం యేసు లేచాడు. ఈ విధంగా అందరి అభిప్రాయాల్ని గమనిస్తే వామ పక్షం పండితులు 12 అంశాలు సరైనవంటున్నారు. ఈ పన్నెండు అంశాలే మనకు చాలు నాకు నాలుగు అంశాలుంటే చాలు.

ఐతే ఈ అంశాలన్నీ తప్పు అని వాదించేవారికి వీటిలో ఒక్కొక్క దాన్ని మనం వివరించాలి. ఒక్కొక్క సిద్ధాంతాన్ని వివరించాలి. ముగింపుగా ఈ వాస్తవాలే, విమర్శక పండితుల సహజ సిద్ధాంతాలన్నీ తప్పు అని నిరూపించి, పునరుత్థానానికి చక్కని సాక్ష్యాధారాలను చూపిస్తున్నాయి.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App వెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

ద జాన్ ఆంకర్ బర్గ్ షో  పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org